# ఆదిలాబాద్-మంచిర్యాల
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
శనివారం 28 డిసెంబర్ 2024 , పేజీలు 04




## రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 23 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 61 వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 18 వేల 82 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 5 వేయి 144 మంది రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.




## మొరం మాయం

**◆ సెలవు దినాలలో జోరుగా తవ్వకాలు పట్టించుకోని సంబంధిత అధికారులు**

**సారంపూర్,డిసెంబర్ 27 ,సూర్య మేజర్ న్యూస్**
సారంగాపూర్ మండలంలో అనుమతులు లేకుండా సాగుతున్న మొరం,ఇసుక వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నది. మొరం, ఇసుక వ్యాపారం చేయాలంటే మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకొని రెవెన్యూ, పోలీసులకు సమాచారం ఇవ్వాలనే నిబంధన ఉన్నది. కానీ సారంగాపూర్ మండలంలో నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**కనుమరుగవుతున్న వనరులు,వృక్ష సంపద**

మొరం మాఫియా ఆగడాలు మితిమీరడంతో వనరులు, వృక్ష సంపద కనుమరుగవుతున్నది. మండలంలోని ఆయా గ్రామాల్లో గుట్టల ప్రాంతాల్లో పట్టా భూములను జేసీబీలతో పెకిలించి మరీ మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఇలాగే కొనసాగితే ప్రకృతి సంపద నశించిపోతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా నిబంధనకు లోబడి రెవెన్యూ మైనింగ్ అధికారుల పర్మిషన్ తీసుకొని అవసరాలకు వినియోగించాలని మండల వాసులు తెలుపుతున్నారు.

## విద్యార్థుల మరణాలు
# ప్రభుత్వానికి కనిపించవా..?

**......బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**బెజ్జూర్ ,సూర్య మేజర్ న్యూస్**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వరుసగా విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.బెజ్జూర్ మండలంలోని అందుగుల గూడ గ్రామానికి చెందిన గత కొన్ని రోజుల క్రితం మరణించిన వెంకటలక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరుసగా విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని వారు అన్నారు. హైదరాబాద్ పట్టణంలో మరణించిన వారికి ఒక న్యాయం వారికి మరొక న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు 54 మంది విద్యార్థులు మరణించారని అయినా ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోలేదని,మరణించిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరగలేదని అన్నారు. తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి ఒక న్యాయం వెంకటలక్ష్మి కుటుంబానికి మరొక న్యాయమా అని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఏం చేస్తున్నారని వారికి విషయం తెలుసుకొని న్యాయం చేసే సోయి లేదా అని అన్నారు. వెంకటలక్ష్మి కుటుంబానికి తాము వల్లెటవారిలో వంరణించిన అన్నివిధాలా అండగా ఉంటామని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం కోసం తమ పార్టీ కార్యకర్తలు పోరాడితే వారిని బలవంతంగా పోలీసులు తీసుకెళ్లడం హేయమైన చర్య అని అన్నారు. అనంతరం గ్రామస్తులు వారి సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజక వర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్,మండల అధ్యక్షుడు బూస సారయ్య,నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు కాసిపాక రాజు, నాయకులు రాజ్ కుమార్ యాదవ్,దాసరి నరేందర్,మండల యూత్ అధ్యక్షుడు దుర్గం తిరుపతి,ఖాజా వెహాబుద్దీన్, బాబాజీ, సుధాకర్ పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందుచేత

**కాసిపేట, డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామం అచ్యుత్ రావు గూడెంలో గురువారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో అత్రం సత్యవతి ఇల్లు కాలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి,నిత్యావసర



సరుకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎమ్మెల్యే వినోద్ తో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్లు,నష్టపరిహారం ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## కవులకు, కళాకారులకు సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం పెట్టిన పేరు

**- ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్**



**మందమర్రి, డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**
కవులకు, రచయితలకు, కళాకారులకు తెలంగాణలోని కోల్ బెల్ట్ ప్రాంతం పెట్టిన పేరు అని, ఈ నేల ఎన్నో పోరాటలకు స్పూర్తినిచ్చిందని సౌత్ ఇండియా డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్ అన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని దర్గా ను దర్శించుకునేందుకు తన కుమారుడితో వచ్చిన శంకర్ కు తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు స్థానిక కళాకారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కేకే - 2 ప్రాంతంలో గల దర్గా ని సందర్శించుకుని ప్రార్థనలు జరిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని గఫూర్ బాబా పీర్లను దర్శించుకుని దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గఫూర్ బాబా ప్రత్యేక ప్రార్థనలు జరిపి వీరిని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక కళాకారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం సబ్బండ వర్గాలకు నిలయమని, సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక అని అన్నారు. జై బోలో తెలంగాణ సినిమా పాట చిత్రీకరణలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పీరీల పండుగలకు సంబంధించి గఫూర్ బాబా పీర్లను వాడుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని మతాల దేవుళ్ళ ఆశీషులు కోరినట్లు చెప్పారు. అప్పుడు మొక్కిన మొక్కును ఇప్పుడు చెల్లించుకునేందుకు ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే తెలంగాణ (డెక్కన్ ప్రాంతం) ఔన్నత్యాన్ని నాటి నిజాం నవాబుల కాలం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన చరిత్రను అందరికీ తెలిసేలా వెబ్ సిరీస్ కు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాంస్కృతిక విప్లవం తీసుకొచ్చిన మందమర్రి కళాకారుడు అంతడుపుల నాగరాజుకు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా అతనికి సముచిత స్థానం లభిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు సాధనవేణి ప్రభాకర్, లయోల కుమార్, సాదుల సాంబయ్య, ముల్కల్ల శంకర్, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, ఉప్పులేటి నరేష్, బియ్యాల ఉపేందర్, ఉప్పులేటి రాజమౌళి, హనుమాండ్ల మధుకర్, రాకం సంతోష్, కొండపర్తి సది, ఎర్రవేని రమేష్ యాదవ్, క్రేజీ విజయ్, ఏ రాజు, పోలు సంపత్, నీలాల శ్రీనివాస్, ఉడుత సాగర్, ఆర్ కే సంపత్, అడ్డగురి లక్ష్మణ్, వేల్పుల రమేష్, అడ్లూరి గిరి, గట్ల సారంగపాణి, రాయబారపు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం 28 డిసెంబర్ 2024

## అతిధి అధ్యాపకులకు ఆహ్వానం

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించటానికి, బోటని, జేవిఎల్ పోస్ట్‌ల కోసం, ఎంఎస్సీ బోటని/జువాలజీ, బిఈడి అర్హత ఉన్నటువంటి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని ప్రిన్సిపాల్ రమణ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30వ తేది 2024 సోమవారం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో మధ్యాహ్నం 10 గంటలకు కళాశాలలో డెమో కొరకు హాజరు కావాలన్నారు. ప్రతిభ కలిగిన వారు ఎంపిక చేయబడతారని ఎంపిక చేయబడిన వారు సొసైటీ నియమ నిబంధనల ప్రకారం పని చేయాల్సి ఉంటుందని ప్రిన్సిపల్ రమా కళ్యాణి తెలిపారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

## మరణం దేశానికి తీరని లోటు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నివాళిలు అర్పించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు,ఈ సందర్భంగా నాయకులు అబ్దుల్ అజీజ్



మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ,మంచితనం,సమర్ధవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్‌ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏర్రం సాగర్ రెడ్డి, కౌన్సిలర్స్ పనస రాజు,పార్వతి విజయ, నాయకులు శ్యామ్ గౌడ్, గొపు రాజం, కట్ల రమేష్,బొడ్డుల ప్రేమ్ సాగర్, మారపల్లి రాజయ్య, అఫ్జల్ లాడెన్,రామ్ సాయి, గంగాధరి చంద్రమోహన్, సంగ రవి ,కుర్మా సురేందర్ ,బైరి మల్లేష్ ,పందిరి లింగయ్య, నల్లూరి రాజు,సునీత తదితరులు పాల్గొన్నారు.

### మతసామరస్యాన్ని చాటుకున్న

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

### - కద్తాల్ అయ్యప్ప ఆలయంలో

### స్వాములకు అన్నదానం చేసిన అర్జుమంద్ అలీ

**సోన్, డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేసి ఓ ముస్లిం సోదరుడు మత సామరస్యాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా సోన్ మండలం కద్తాల్? గ్రామ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో నిర్మల్ పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ అయ్యప్ప స్వాములకు శుక్రవారం అన్నదానం చేశాడు. దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించాడు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపాడు. అంతకుముందు గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, నాయకులు జునైద్ మెమన్, మతిన్, చిన్ను, భూమేష్, అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.



## అఖిలభారత ప్రధాన్ ఉత్తం సంఘటన్

## మండల కమిటీ ఎన్నిక

**జన్నారం, డిసెంబరు 27, సూర్య మేజర్ న్యూస్ :**

అఖిల భారత ప్రధాన్ ఉత్తమ్ సంఘటన్ జన్నారం మండల



కమిటీని రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు పెందూరు లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్సెంగా వెంకటేశ్వర్ రావుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కుర్సెంగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పర్చేకి వెంకటరమణలను ఎన్నుకొని వారికి నియామక పత్రాలను జిల్లా నాయకులు అందజేశారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**వాంకిడి డిసెంబర్ 27.సూర్య మేజర్ న్యూస్**

దేశ ప్రధానిగా ఎనలేని సేవలందించిన మన్మోహన్ సింగ్ అకాల మరణం పార్టీకి తీరని లిలోటు అని ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మృతి పట్ల సంతాప




సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుగుణ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో ఆర్థిక మంత్రిగా ఆయన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని, దేశానికి ఎనలేని సేవలందించిన మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మండల పార్టీ నాయకులతో కలిసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, పట్టణ అధ్యక్షుడు అనిల్. నాయకులు దాదాజీ, సుధాకర్, గణేష్, హన్మంతు, జైరామ్, సునీల్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి

**వాంకిడి డిసెంబర్ 27.సూర్య మేజర్ న్యూస్.**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ యువజన సంఘం,సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, పులే అంబేద్కర్ బుద్ధ వెల్పేర్ సొసైటీ మండల అధ్యక్షులు ,బిఎస్‌పి జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే,,ప్రధాన కార్యదర్శి విలాస్ కొబ్రాగడే,సమాజ అధ్యక్షులు మహాత్మే రాజేంద్ర ప్రసాద్,అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్,దుర్గం శ్యామ్ రావు,(డొండుజి),నాయకులు ఉప్రే రోషన్, ప్రతాప్, రమేష్ డోన్‌గ్రే, గేడామ్ హిరిశాన్,దుర్గం కిరణ్, చునార్కార్ శివాజీ, నూతన్, రమేష్,జైపాల్, సోను, దుర్గం సంతోష్, కే.తిరుపతి, చంద్రమణి, వివేక్,దుర్గంపోచాలు, అశోక్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్ యు టిఎఫ్ మహాసభల

## పోస్టర్లు విడుదల

**జన్నారం, డిసెంబరు 27, సూర్య మేజర్ న్యూస్ :**




నల్గొండ జిల్లాలోని లక్ష్మీ గార్డెన్ లో ఈనెల 28, 29, 30 తేదీలలో టీఎస్ యు టిఎఫ్ తెలంగాణ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం జన్నారంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజ వేణు మాట్లాడుతూ నూతన విద్యా విధానం 20–20 ని రద్దు చేయాలని సిపిఎస్ విధానం రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తు ప్రభుత్వానికి చేరవేస్తామని తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణలు కాంతారావు, రాజన్న, లక్ష్మణ్ తదితరులున్నారు.

### కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో

## మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు.

**మంచిర్యాల టౌన్,డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నికలంటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. అన్నారు.దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ,మంచితనం,సమర్ధవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్‌ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు సంగెపు ఎల్లయ్య,పలిగిరి కనకరాజు,ఎన్నం కిరణ్,ఓరుగంటి ఎల్లయ్య,మారపల్లి రాజయ్య , మొగిలి తిరుపతి,సారంపల్లి రవి,సామల మనోజ్,పత్తిపాక చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత రైల్వే బోర్డు మెంబర్‌గా

## గణేష్ పాటిల్ బోసారే

**గుడిహత్నూర్: డిసెంబర్, 27 మేజర్ సూర్య న్యూస్:**



మండలంలోని బెల్లూరి గ్రామానికి చెందిన గణేష్ పాటిల్ బోసారే దక్షిణ భారత రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ (డిఆర్‌యూసిసి) కమిటీ మెంబర్‌గా శుక్రవారం నియమితులు య్యారు. సికింద్రాబాద్లోని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం లో డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనాథ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన దక్షిణ మధ్య రైల్వే సభ్యులకు, అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్, ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, ఆదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ చంద్ర కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నివాళులు

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే నివాసం లో మంచిర్యాల



జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని మంత్రి డా.మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ వివిధ హెూదాల్లో దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు పాలుగోన్నారు.

# ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**తిర్యానీ డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో నెంబర్ ని 50 రద్దు చేయాలని పంచాయతీ పరిశుద్ధ కార్మికులు





శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు టోకెన్ సమ్మెను చేపట్టారు. ముందుగా వారు నిన్న రాత్రి పరమపదించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల గౌరవ అధ్యక్షులు సుద్దాల తిరుపతి అధ్యక్షులు శంకర్ ఉపాధ్యక్షులు జంగు కార్మికులు చిలుక రవి, నరేష్, రాములు, భగవంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన్ పల్లి అడవుల్లో
## ఇన్స్ పెక్టర్ జనరల్ ఫారెస్ట్ అధికారి పర్యటన

**జన్నారం, డిసెంబరు 27, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ లో శుక్రవారం ఇన్స్




పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ హేమంత్ పర్యటించారు. గురువారం రాత్రి టవర్లో హేమంత్ బస చేసి శుక్రవారం ఉదయం నుంచి భర్తన్ పేట్ సెక్షన్లో పర్యటించారు. గనిశెట్టి కుంట, మైసమ్మ కుంట, నార్లాపూర్ సౌత్ లలో గడ్డి క్షేత్రాలను సందర్శించారు. అలాగే కుంటలు, చెరువులు, చెట్లపై వాలిన పక్షులను కెమెరాలలో బంధించారు. ఆయన వెంట ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ హనుమంతరావు, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

**తలమడుగు డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:** భారత దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరిచిన ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మన్మోహన్ సింగ్ అని ఆయనను దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. దివంగత నేత పద్మభూషణ్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల దేశవ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు అందులో భాగంగా తలమడుగు మండల కాంగ్రెస్ పార్టీ శాఖ




ఆధ్వర్యంలో సుంకిడి అంతరాష్ట్ర రహదారిపై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పువ్వులు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి పేదల ఇళ్లల్లో అభివృద్ధి వెలుగును తీసుకువచ్చారని విద్యా హక్కు చట్టం , ఆహార భద్రత చట్టం ఆధార్ కార్డు ఏకకాలంలో రైతులకు పంట రుణమాఫీ చేసిన ఘనత ఆయనదని తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఏళ్ల పాటు పోరాడిన ఎవరు చెయ్యలేదు మన్మోహన్ సింగ్ వల్ల ఈరోజు మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. అనంతరం ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ రెడ్డి, రాజేశ్వర్, బాబన్న, వెంకన్న యాదవ్, రమేష్ రెడ్డి, గంగారెడ్డి, లక్ష్మన్న, విలాస్, నారా యణ నడిపెన్న గంగారం మోహన్ తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు
# పంపిణీ చేసిన దెబ్బడి అశోక్

**తలమడుగు డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:** అనాథ పిల్లలకు వృద్ధులకు సేవ చేయడం నాకు దొరికిన ఓ అదృష్టమని సాయలింగి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు దెబ్బడి అశోక్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా ఆ గ్రామ వృద్ధులందరికీ సాయి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు అశోక్ చలి దుప్పట్లను వృద్ధులకు పంపిణీ చేసి



ఉదారతను చాటుకున్నారు. దెబ్బడి అశోక్ మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం అంటే ఓ గౌరవంగా బాధ్యతగా భావించి చేస్తూ ఉంటే మనకు మన పిల్లలకు ఆ దేవుడు ఎప్పుడు తోడునీడగా ఉండి సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉంచుతాడని ప్రతి ఒక్కరు వృద్ధులకు అదేవిధంగా అనాథ పిల్లలకు పేద ప్రజలకు మన వంతుగా ఏదో ఒక సహాయ సహకారం చేస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, నాయకులు వెంకన్న యాదవ్,పోచన్నా, అశోక్, శ్రీకాంత్ గ్రామస్తులు వృద్ధులు తదితరులున్నారు.

## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు

**జన్నారం, డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :** స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా పది సంవత్సరాలపాటు దేశానికి చేసిన సేవలు ఎనలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ జిల్లా మండల నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, దోమల రమేష్, దుర్గం లక్ష్మీనారాయణ, సుధాకర్ నాయక్, కానుగంటి రాజన్న, మౌలానా, అల్లం వెంకటరాజం, దుర్గం గంగాధర్, అజార్ తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి మన్మోహన్ సింగ్
# అందించిన సేవలు మరువలేనివి
### - ఖానాపూర్ ఎం.ఎల్.ఏ వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎంఎల్ఏ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా




మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులను తీసుకువచ్చిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కుతుందన్నారు. మాజీ ప్రధాని మంత్రి పివి నరసింహారావుతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను ఆయన చెక్కదిద్దారని ఎంఎల్ఏ గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయన ఆశయ సాధనకై కృషి చేస్తుందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయనంద్ , మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూసుఫ్ ఖాన్, వెంక గౌడ్, అబ్దుల్ మజీద్, మాజీ ఎంపిటిసి శంకర్, మండల మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్, పట్టణ మైనార్టీ షౌకత్ పాషా, శేషాద్రి, తోట సత్యం, నెరేళ్ల సత్యనారాయణ, పెందురు మాధవ్, శారు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని సుల్తాన్ కూడా కాలనీలో శుక్రవారం ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆడ వెంకటేష్ మానవ హక్కుల వేదిక జిల్లాఅధ్యక్షుడు సుజాయిద్ ఖాన్ ఐ ఆర్ ఎస్ ఇన్కమ్ టాక్స్ అధికారి ప్రకాష్ రాథోడ్ సహకారంతో వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఆయన వెంట షేక్ ఫారుక్ ఆడ రామచందర్ తదితరులున్నారు.



# సిమెంట్ ఇటుకల తయారీలో అక్రమంగా ఇసుక వినియోగం

**- లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి**

**- నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సిమెంట్ ఇటుకల తయారీలో అక్రమంగా ఇసుకను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. జిల్లాలో ఎటువంటి ఇసుక రీచ్‌లు లేకపోవడంతో సిమెంట్ ఇటుకల తయారీ వినియోగించే ఇసుకను సమీపంలోని ఉన్నటువంటి వాగులు, ఒర్రెల నుండి ఇసుక అక్రమంగా సేకరించి ఉపయోగిస్తున్నారు. అక్రమ ఇసుక తరలింపు పై వివిధ పత్రికలలో వార్తలు రావడంతో రెవెన్యూ , భూగర్భ గనుల శాఖ , పోలీసులు ఆయా ప్రాంతాలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధిస్తున్నారు. తాత్కాలికంగా కొన్ని రోజులపాటు హడావుడి చేసే అధికారులు అ తరువాత ఇసుక అక్రమ రవాణాపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇసుక రవాణా పై పలుమార్లు వార్తలు రావడంతో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి ఒక్కొక్క ట్రాక్టర్కు రూపాయలు 1800 చెల్లించి ఇసుకను తీసుకువెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అందుకు అనుగుణంగా కొన్ని రోజులపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కొన్ని ట్రాక్టర్లకు రుసుము చెల్లించి ఇసుకను తీసుకు వెళు తున్నారు. అధికారుల హడావుడి తగ్గిన తర్వాత యధావిధిగానే ప్రభుత్వానికి ఎటువంటి రుసుములు చెల్లించకుండానే వందలాది ట్రాక్టర్ల ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను సేకరించి నిలువ చేసుకొని సిమెంట్ ఇటుకల తయారీలో వినియోగిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయలు గండి కొడుతున్నారు. సిమెంట్ ఇటుకల తయారీలో వినియోగిస్తున్న ఇసుక అక్రమంగా సేకరిస్తున్న విషయం బహిరంగ రహస్యమేనని తెలుస్తుంది. అప్పుడప్పుడు అక్రమ రవాణాపై ఎవరైనా రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ,పోలీస్ శాఖకు ఫిర్యాదు చేస్తే అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలనుపట్టుకొని జరిమానాలు విధిస్తున్నారు. తాత్కాలికంగా జరిమానాలు చెల్లించి ఇసుక అక్రమ రవాణా దారులు తిరిగి యధావిధి గానే తమ దందాను కొనసాగిస్తున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లు విచ్చలవిడిగా అక్రమంగా ఇసుకను సేకరిస్తుండడంతో ఇటుక తయారీ యూనిట్ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేసింది లేదు అక్రమ ఇసుక నిల్వ చేస్తున్న వారిపై చర్యలు తీసుకున్నది లేదు. దీంతో ఇసుక అక్రమ రవాణా సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లకు భారీ స్థాయిలో చేరుతున్నాది. ఈ అక్రమాలపై పోలీస్, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారులు పటిష్ట చర్యలు చేపడితేనే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిని నిరోధించవచ్చు.సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లను ఆకస్మిక తనిఖీలు చేపడితే మరిన్ని అక్రమాలుబహిర్గతమయ్యే అవకాశం ఉన్నదనితెలుస్తుంది. జిల్లాలో కొనసాగుతున్న సిమెంట్ ఇటుక తయారీ యూనిట్లు పూర్తిస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సంబంధితశాఖ అధికారులు మాత్రంనిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెలువడుతున్నాయి.

## ప్రభుత్వం పత్తికి అందిస్తున్న కనీస మద్దతు ధరతో రైతులు లబ్ధి పొందాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.డి.షాబొద్దిన్**

**మంచిర్యాల,డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో ఎం.డి.షాబొద్దిన్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో జిన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేసిన సి.సి.ఐ. కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఈ నెల 27వ తేదీ వరకు 1 లక్ష 6 వేల 420 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులు, ఇతర కారణాల వలన పత్తి స్థితి మారిందని, నవంబర్ 2వ వారంలో ఎం.ఈ.సి.హెచ్. పద్ధతిలో కొనుగోలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్, లక్షెట్టిపేట కేంద్రాలలో పత్తి కొనుగోలు అధికారి డి. కె. నాయక్, కిరణ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో జనవరి 1, 2025 నుండి ఎం.ఈ.సి.హెచ్. పద్ధతిలో పత్తి కొనుగోలు జరుగుతుందని, బెల్లంపల్లి పరిధిలో ఇప్పటికే కొనుగోలు కొనసాగుతుందని తెలిపారు. 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ కు 7 వేల 421 రూపాయలు, 9 శాతం ఉంటే 7 వేల 346 రూపాయలు, 10 శాతం ఉంటే 7 వేల 272 రూపాయలు, 11 శాతం ఉంటే 7 వేల 198 రూపాయలు, 12 శాతం ఉంటే 7 వేల 124 రూపాయలు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ పత్తి పంటను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## ముధోల్ సిఐ-ఎస్ఐకు సన్మానం

**ముధోల్ :డిసెంబర్ 27:సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్లోని పోలీస్ స్టేషన్లో సీఐ జి.మల్లేష్ ఇటీవలే ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ కుమార్‌ను మండల ఆర్ఎంపి-పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు చాతరాజు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తమ




వంతుగా పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ముధోల్ సిఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జి. మల్లేష్ తనదైన శైలిలో సర్కిల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సంజీవ్ కుమార్ సైతం శాంతి భద్రతల పరిరక్షణకు తనదైన శైలిలో ముందుకు వెళ్తారని ఆకాంక్షించారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు వైద్యం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని కుర్మపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మంచిర్యాల జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో 51 నల్లజాతి పశు వులకు,రెండు ఆవులకు ఉచిత గర్భకోశవ్యాధి నివారణ,పశువైద్య చికిత్సలు,కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 28దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగినది.స్థానిక డాక్టర్ మాట్లాడుతూ కొత్త టెక్నాలజీలో భాగంగా పశువులలో లింగనిర్ధారిత వీర్యం చేయటం వల్ల 90%ఆడ దూడలు పుట్టడం జరుగుతుంది అని ఈ యొక్క ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాజు,స్థానిక మండల్ డాక్టర్ తిరుపతి,గోపాలమిత్రజిల్లా సూపర్వైజర్ రవి,శ్రీనివాస్, కుర్మసంగం సభ్యులు,పశురైతులు ,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్

**బోథ్, డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీనాయకులు,మండలప్రజలు పూలమాలలు సమర్పించిఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి, ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న భారత దేశంలో మిశ్రమ ఆర్థిక విధానాలను తీసుకువచ్చి ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకువచ్చి దేశీయ మార్కెట్లను కాపాడిన ఆర్థిక రాజనీతజ్ఞుడు దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు,దేశంలో కరువు వలసల నివారణకు ఉపాధి హామీ చట్టాన్ని,ఆహార భద్రత చట్టాన్ని, ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశంలో నూతన సంస్కరణలను తీసుకువచ్చింది వారి హయాంలోని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ చైర్మన్ రాజు యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీలు ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, రమేష్, భోజన్న, షేక్ షాకీర్,గంగాధర్,ఉమేష్,పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై

# రూరల్ పోలీసుల దాడి

**...పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు**

**- జూదం ఆడే వారి పై, నిర్వహించే వారి పై నిఘా**

**కాగజ్నగర్ రూలర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోరిగాం గ్రామ శివారులో గల చెట్ల పొదల్లో రహస్యంగా సాగుతున్న పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బోరిగాం శివారు లో పేకాట నడుస్తున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఆ ప్రాంతంలో దాడి నిర్వహించగా ఐదుగురు నిందితులు పేకాట




ఆడుతూ పట్టుబడినట్లు వెల్లడించారు. పేకాట రాయుళ్ళ వద్ద నుండి 5,500 రూపాయల నగదు,ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనపర్చుకొని నిందితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ పేర్కొన్నారు. జూదం ఆడే వారి పై, నిర్వహించే వారి పై నిఘా పెట్టి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

## ఎం.బి.సి. కులాల జాబితాను విడుదలచేయాలి


**-సుంకెట పోశెట్టి**



**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలోని అత్యంత వెనుకబడిన ఎం.బి.సి కులాల జాబితాను విడుదల చేసి స్థానిక ఎన్నికలలో ప్రత్యేక రాజకియ రిజర్వేషన్స్‌లను అమలు చేసి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ బద్ధంగా ఎం.బి.సిలో ఎ,బి,సి,డి వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలు జరపాలని తెలంగాణా బీసీ-ఎ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి భైంసా పట్టణంలోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎం.బి.సి కులాలైన రజక,నాయిబ్రామణ,గంగాపుత్ర,మేధరి,ఒడ్డేరా, జంగం,అయ్యవారు తదితర కులాల వారు కనీసం సర్పంచ్ కూడా కానీ లేని పరిస్థితులు ఉన్నాయి.కావున ఇలాంటి వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.


# వైభవంగా సామూహిక మహా మండల పడిపూజ మహోత్సవం



## - అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధిలో శుక్రవారం సామూహిక మహా మండల పడిపూజ (మెట్ల పూజ) మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి శరణుఘోషతో, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులు పాటలు పాడుతూ నృత్యాలు చేసి పరవశించిపోయారు. పడిని పురస్కరించుకుని పురోహితులు చిమిరాల దామోదరచార్యులు, మాదిరాజు శరత్ శర్మ, మాదిరాజు మధు శర్మ లు పలు రకాల పూలతో స్వామి వారిని అలంకరించి మంత్రోచరణలతో అభిషేకాలు, మెట్ల పూజ చేశారు. ఉదయం 5 గంటల 30 నిమిషాలకు శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికి విశేష అభిషేకములు, శ్రీ అభయ ఆంజనేయ స్వామికి అభిషేకం అనంతరం శ్రీ సంతోషి మాత అమ్మవారి చీరల వేలం నిర్వహించారు. సాయంత్రం గురుస్వామి వల్స సదానందం ఆధ్వర్యంలో మహా మండల పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా హారతి, పవళింపు సేవ (హరివరాసనం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కన్నుల పండువగా నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవంలో మంచిర్యాల అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులకు, భక్తులకు మహా అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి - స్రవంతి దంపతులు పాల్గొని అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించారు. అనంతరం అన్నదాత దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులర్పించిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయినదని,సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగాడని,దేశ ప్రజల జీవితాలను వెలుగు వరించేందుకు విశేష కృషి చేశారని,దూరదృష్టి కలిగిన రాజనీతజ్ఞున్ని దేశం కోల్పోయినదని, ఆయన విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయని పేర్కొన్నారు.మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మ ఎక్కడున్నా శాంతించాలని వాకర్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సలహాదారులు,వాకర్ సభ్యులు,పాల్గొన్నారు.




## ఆర్థిక సంస్కరణల
# రూపశిల్పి మన్మోహన్ సింగ్

**బోథ్, డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజలు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి, ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న భారత దేశంలో మిశ్రమ ఆర్థిక విధానాలను తీసుకువచ్చి ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకువచ్చి దేశీయ మార్కెట్లను కాపాడిన ఆర్థిక రాజనీతజ్ఞుడు దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు,దేశంలో కరువు వలసల నివారణకు ఉపాధి హామీ చట్టాన్ని, పోషకాహార లోపం లేకుండా ఆకలి చావులు ఉండవద్దని ఆహార భద్రత చట్టాన్ని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని అమలు చేశారని, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశంలో నూతన సంస్కరణలను తీసుకువచ్చింది వారి హయాంలోని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, మాజీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీలు చట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, భోజన్న, షేక్ షాకీర్, గట్ల గంగాధర్, ఉమేష్, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల ఏకగ్రీవం ఎన్నిక

**కుబీర్,డిసెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం సిర్పల్లి,జాంగావ్ గ్రామాల బూత్ అధ్యక్షులను కుబీర్ మండల బిజెపి అధ్యక్షులు ఏశాల దత్తాత్రేయ, బిజెపి కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు రిటర్నింగ్ అధికారి పండిత్ జాదవ్ తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు.



## మాజీ ప్రధాని నాయకుల నివాళులు

**బెజ్జూర్,డిసెంబర్27,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశారని,ఆర్థిక సంస్కరణలతో దేశ అభివృద్ధికి పునాదులు వేశారని వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కారి రమేష్,ఉమ్మరి లింగయ్య,రంగు సురేష్ గౌడ్,జంగిటి సత్యనారాయణ,జలపతి,జంగిటి మల్లేష్,సల్మాన్ ఖాన్,ఇగురపు వెంకటేష్,గుమ్ముల శ్రీనివాస్,కుమ్మరి పోశం,మూస అరుణ్,చటారి బక్కన్న,ఇద్రిస్,రాకేష్,బ్రమ్మయ్య,మేర రంగయ్య పాల్గొన్నారు.

